క్లుప్తంగా

జగనన్నతో సంక్షేమాభివృద్ధి



గృహసారథులకు కిట్లు అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమని కౌన్సిలర్ శివ అన్నారు. పట్టణంలోని 33 వార్డులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులో సంక్షేమ లబ్ధికి సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాధిక్, జేసీఎస్ కన్వీనర్ నౌషాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి రిమాండ్

చిలమత్తూరు: గతేడాది డిసెంబరు 30న కోడూరు–2 సచివాలయ ఉద్యోగి శ్రీకాంత్‌పై దాడి చేసిన కేసులో సీపీఎం నాయకుడు ప్రవీణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ గంగాధర్ తెలిపారు. ఆ కేసులో మిగిలిన వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రూ.2.5 లక్షల నష్టం


దుకాణంలో కాలిపోయిన వస్తువులు

పెనుకొండ: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో రూ.2.5 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. వివరాల్లోకెళితే.. పట్టణంలోని దర్గాపేటకు చెందిన జాహెద్ టీ కేఫ్‌తో పాటు బేకరీ వస్తువులు విక్రయించేవాడు. అయితే మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో దుకాణంలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి చెప్పడంతో వారు మంటలను అదుపు చేశారు. రూ.2.5లక్షల నష్టం జరిగిందని బాధితుడు జాహెద్ ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యక్తికి గాయాలు

గోరంట్ల: మండల పరిధిలోని గుంతపల్లి సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కరావులపల్లికి చెందిన ప్రతాప్‌రెడ్డి గాయపడ్డారు. పోలీసుల వివరాలమేరకు.. ప్రతాప్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంలో గోరంట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా గుంతపల్లి సమీపంలో బైక్ అదుపు తప్పింది.గాయపడిన ప్రతాప్‌రెడ్డిని స్థానికులు గోరంట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఇస్తెమా ఏర్పాట్ల పరిశీలన


సదుపాయాలను పరిశీలిస్తున్న నాయకులు

హిందూపురం: పట్టణంలోని పరిగి రోడ్డులో గురువారం నుంచి జరగనున్న ఇస్తెమాకు సంబంధించిన ఏర్పాట్లను వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి బుధవారం పరిశీలించారు. ఇస్తెమాకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చదువుతోనే భవిష్యత్తు

రొళ్ల: ప్రాథమిక విద్య దశ నుంచి పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్ఎం యంజారప్ప పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బీజీ హళ్లి ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కౌమార దశలో వచ్చే శారీరక మార్పులపై బాలబాలికలకు అవగాహన కల్పించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పెనుకొండ: పేద ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఖమ్రూద్దీన్ ఆలీ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఖలీముల్లా పేర్కొన్నారు. పట్టణంలోని ఖమ్రూద్దీన్ ఆలీ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

'చిన్నారుల' కేంద్రం ప్రారంభం


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీడీఓ

పావగడ: గ్రామీణ ప్రాంతంలోని చిన్నారుల పౌష్టికతను కాపాడేలా బీడీఓ జానకీరామ్ బుధవారం బ్యాడనూరులో చిన్నారుల ఇల్లు కేంద్రాన్ని ప్రారంభించారు. జానకీరామ్ మాట్లాడుతూ రైతులు, కూలి కార్మికులు, నరేగా కూలీలు పనులకు వెళ్లే ముందు చిన్నారులను ఈ కేంద్రంలో వదిలి వెళ్లొచ్చన్నారు. పౌష్టికారం అందించడంతో పాటు విద్య, క్రీడలు నిర్వహిస్తామన్నారు.

రూ. 3 వేలు.. మురిపింఛన్

- పండుగలా పింఛన్ల పంపిణీ
- రూ.3 వేలు పింఛన్ అందివ్వడంతో లబ్ధిదారుల హర్షం
- సీఎం జగనన్న మేలును మరువొద్దన్న ప్రజాప్రతినిధులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. సామాజిక పింఛన్లను రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. రూ.3 వేల పింఛన్ చేతికి అందడంతో పింఛన్‌దారుల ముఖం వెలిగిపోయింది.



లేపాక్షి: లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

లేపాక్షి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని హిందూపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపికా కోరారు. బుధవారం ఉదయం స్థానిక గ్రామ సచివాయం –1, 2లో వైఎస్సార్ పెంఛన్ కానుక వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దీపిక మాట్లాడుతూ అవ్వతాతలకు మనవడిగా, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు అన్నగా, తమ్ముడిగా చేనేత, కల్లుగీత, మత్స్య, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు శేయోభిలాషిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను రూ.3 వేల వరకూ పెంచి హామీని సంపూర్ణంగా నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, కోఆప్షన్ సభ్యులు బషీర్, అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, నాయకులు ఇర్ఫాన్, నిస్సార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం సచివాలయం 1, 2, 3 పరిధిలోని కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి పింఛన్ పత్రాలను అధికారులు అందజేశారు. మండలంలో 50 మందికి కొత్తగా మంజూరైన పింఛన్ అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రూప, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బి.తిమ్మయ్య పాల్గొన్నారు.


అమరాపురం: పింఛన్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అమరాపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యాక్రమాన్ని ఎంపీడీఓ మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు వీరక్యాతరాయ, గగన, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తదితరులు మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ కొత్తగా మంజూరు కావాలంటే గ్రామంలో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు మరణిస్తేనే ఇచ్చే వారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం రూ.250 పెంచుతూ చివరగా రూ.3 వేలు ఇస్తున్నామన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత మొత్తంలో పింఛన్ ఇవ్వడం లేదన్నారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో మరోసారి నిండు మనసుతో సీఎం.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రూ.3 వేలు పింఛన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయం జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ మునిస్వామి, ఈఓఆర్డీ నాగముని తదితరులు పాల్గొన్నారు.


రొద్దం: కొత్త పింఛన్లు అందజేస్తున్న అధికారులు, నాయకులు


లేపాక్షి: గ్రామ సభకు హాజరైన ప్రజలు


అమరాపురం: పింఛన్ వారోత్సవాలకు హాజరైన లబ్ధిదారులు

సీఎంకు రుణపడి ఉంటాం



నాభర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామ వలంటీర్ నా ఆధార్ కార్డులు, బియ్యం కార్డు తీసుకువెళ్లి పింఛన్ మంజూరు చేయించారు. ఇంటి వద్దకే వచ్చిన వలంటీర్ సంబంధిత పత్రాలను తీసుకెళ్లి పింఛన్ వచ్చేలా చేశారు. పింఛన్ మంజూరు చేయడంతో ఆనందంగా ఉంది. బాధిత కుటుంబానికి ఇంత త్వరగా న్యాయం చేసేలా చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉంటాం. – శివమ్మ రొద్దం

మళ్లీ జగనే రావాలి



మన రాష్ట్రానికి మళ్లీ జగన్ సారే ముఖ్యమంత్రి కావాలి. మా వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి నాకు పింఛన్ రాకపోవడాన్ని గుర్తించి దరఖాస్తు చేయించారు. నాకు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పింఛన్ రూ.3 వేలు ఇచ్చారు. నిజంగా జగన్ లాంటి సీఎంను ఎక్కడా చూడలేదు. మళ్లీ ఆయనకే నా ఓటు.

– హేలమ్మ, కాచికుంట

చాలా ఆనందంగా ఉంది



నా భర్త మూడు నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో మృతి చెందాడు. అయితే తక్షణ సాయం కింద నాకు రూ.10 వేలు ఇచ్చారు. మిగతా బీమా సొమ్ము త్వరలో వస్తుంది అన్నారు. ఇంతలోనే వలంటీర్ వచ్చి వితంతు పింఛన్‌కు దరఖాస్తు చేయించారు. ఇప్పుడు రూ.3 వేలు వితంతు పింఛన్ ఇచ్చారు. చాలా ఆనందంగా ఉంది. ఇది నా కుమారుడి చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

– మంజుల, హలుకూరు

జగన్‌కే మా మద్దతు



చెప్పిన మాట ప్రకారమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచారు. చాలా ఆనందంగా ఉంది. నా ప్రాణం ఉన్నంత వరకూ జగన్‌కే మా మద్దతు. మాలాంటి వృద్ధులను గతంలో ఏ ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవు. మళ్లీ జగన్‌కు ముఖ్యమంత్రిని చేసుకుంటాం. – కరియన్న, కె.శివరం

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

- ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: 'వచ్చే ఎన్నికల్లో పెనుకొండ కోటపై మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించడానికి పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి' అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. బుధవారం గోరంట్ల బస్టాండ్ సర్కిల్‌లో గ్రామ పంచాయతీ నిధులు రూ.2.5 కోట్లతో నిర్మించిన వ్యాపార భవన సముదాయాన్ని ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ ప్రారంభించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముప్పై ఏళ్లుగా పెనుకొండ నియోజకవర్గంలో అధికారంలో ఉన్నప్పటికీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తరువాత పెనుకొండలో మెడికల్ కళాశాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గోరంట్లలో నాలుగేళ్ల కాలంలో రూ.8 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ సామాజిక సమీకరణల్లో భాగంగానే ఎమ్మెల్యే శంకరనారాయణ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్తగా అధిష్టానం ఎంపిక చేసిందన్నారు. నియోజకవర్గాన్ని శంకరనారాయణ అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజబాయి, ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, గోరంట్ల మార్కెట్ యార్డు అధ్యక్షుడు బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బాషా, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్ సాహెబ్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి, డివిజినల్ పంచాయితీ అధికారి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.


వ్యాపార భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

లోటు పాట్లు ఉంటే చెప్పండి

- సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

పెనుకొండ: ఎన్నికల జాబితాకు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన ఫారం–6, ఫారం–7 లను పూర్తిస్థాయిలో మార్పులు చేర్పులు చేసినట్లు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలకు సంబంధించి, ఇతర ఏవైనా ఆక్షేపణలు ఉన్నా ఎన్నికల సిబ్బందికి అందజేయాలన్నారు. సమావేశంలో ఏఓ రమణ, డీటీలు హనుమంతు, గణేష్, షాషావలి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ, బీజేపీ, టీడీపీ నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణపై అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.


పెనుకొండ: సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

చిలమత్తూరు: పేదల సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. బుధవారం మండలంలోని దిగువపల్లి తండా పంచాయతీలోని దిగువపల్లితండా, అంజనీతండాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ని ఆశీర్వదించి పురంలో పార్టీ జెండా ఎగిరేలా చేసేందుకు చేయి చేయి కలపాలని కోరారు. అనంతరం ఆమె ప్రజల తాగు నీటి కోసం వేసిన నూతన బోరుబావికి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ నీలీబాయి, ఎంపీటీసీలు మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ, కోడూరు సర్పంచ్ మురళీమోహన్, సింగిల్‌విండో చైర్మన్లు హనుమంతరెడ్డి, దివాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాబేనాయక్, మాజీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, రంగారెడ్డి, రవీంద్రరెడ్డి, షాకీర్, నయిముల్లా, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

హిందూపురం టౌన్: దేశంలో, రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంజీఎం పాఠశాల ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు.

పెనుకొండ: పట్టణంలో అంబేడ్కర్ సర్కిల్లో బుధవారం బీజేపీ నాయకులు వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రామాంజినేయులు, రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్, రవి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామారావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని సీసీగిరిలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. మండలస్థాయి అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


పావగడ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ చంద్రశేఖర్ గ్రామీణ ప్రజలకు సూచించారు. తాలూకాలోని నలిగానహళ్లిలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు వెంకటేశ్వరులు, పాఠశాల హెచ్ఎం మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


హిందూపురం: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

జోరుగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

హిందూపురం: ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే జగనన్న లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో ముద్దిరెడ్డిపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద వైద్యశిబిరం నిర్వహించారు. ఇంద్రజ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్ష అని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పేదలకు వరమని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ మంజువాణి తెలిపారు. బుధవారం పట్టణంలోని కోటవీధి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. మంజువాణి మాట్లాడుతూ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.


మడకశిర: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపునకు తరలివచ్చిన ప్రజలు

డ్రాపౌట్స్‌పై ప్రత్యేక దృష్టి

అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ–2 చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో సాయి సంకల్ప ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డ్రాపౌట్ విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తిరిగి వారు పాఠశాలలకు వచ్చేలా అవగాహన కల్పించారు. హెచ్ఎం రవీంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'


గుట్టూరులో వాలీవాల్ ఆడుతున్న క్రీడాకారులు

పెనుకొండ రూరల్: మండలంలోని ఎర్రమంచి, నాగళూరు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించారు.

లేపాక్షి: మండలంలోని కోడిపల్లిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా బుధవారం జరిగిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు సర్పంచ్ మంజునాథ్ రూ. 5 వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి ఆనంద్, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

పెనుకొండ: పట్టణంలోని తోటగేరిలో బుధవారం నాగేశ్వరీదేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

పూలేకు ఘన నివాళి


హిందూపురం: సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సాక్షిబృందం: మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో పూలే చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే చేసిన సేవలను గుర్తు చేశారు.

12న సామాజిక తనిఖీపై బహిరంగ సభ

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 12న సామాజిక తనిఖీపై బహిరంగా సభను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆజాద్, ఏపీఓ ఓబుళప్ప తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉపాధి సిబ్బంది, కూలీలు, మేట్లు బహిరంగా సభకు హాజరు కావాలన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా చంద్రమౌళి



హిందూపురం అర్బన్: హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రథమశ్రేణి కార్యదర్శిగా జి. చంద్రమౌళి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి వ్యాపారులు, ఏజెంట్లు, ఉద్యోగులు, రైతులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్తామన్నారు.